# సాంఘిక శాస్త్ర బోధన విలువలు

1. ఓ వ్యక్తికి లేదా వస్తువుకి ప్రాధాన్యత, గౌరవం, ఉపయోగం కలిగించే గుణం?

జ. విలువ

2. విలువ అనేది?

జ. ఆలోచన

3. మానవ ప్రవర్తనలో వచ్చే మార్పు?

జ. విలువ

4. ఏది ప్రధానం, ఏది అప్రధానం అన్న వాటి గురించి భావాలే?

జ. విలువలు

5. ఓ వస్తువు, సన్నివేశం, భావం, కృత్యం, యోగ్యత, మంచితనం గురించి ధృఢమైన నమ్మకమే విలువ అన్నది?

జ. బాండ్

6. ఈ సమాజంలో ఎక్కువ మంది ఆచరించే ఆదర్శాలు, నమ్మకాలు, నియమాలే విలువలన్నది?

జ. కానే

7. విద్యా లక్ష్యాలే విద్యా విలువలు అన్నది?

జ. కన్నింగ్ హామ్

9. ప్రేమగాచూసేది, పొందాలనుకునేది, అభిమానించేది, పొగిడేది, ఊహించేది ఆనందించేదే విలువ?

జ. జాన్ డ్యూయి

10. ఓటమి ఎరుగని వ్యక్తి కంటే, విలువలకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తే మిన్న ?

జ. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

11. ఉపాధ్యాయుడు విలువలకు, ఆదర్శాలకు ఎలా ఉండాలి.

జ. ప్రతికగా

12. సామాజిక, శాస్త్రీయ,ఆర్థిక సమస్యల పరిష్కారానికి విలువల విద్య అవసరమని అభిప్రాయపడింది?

జ. కొఠారి కమిషన్

13. అమూర్తమైనవి, అంతర్లీనమైనవి?

జ. విలువలు

14. సాపేక్షమైనవి, ఆపాదించేవి?

జ. విలువలు

15. సమ్మృత కలిగినవి?

జ. విలువలు

16. యోగ్యతను నిర్ధారించడానికి వినియోగించే సూత్రాలు, ప్రమాణాలు?

జ. విలువలు

17. ఆశయాల ప్రకారం సాంఘిక శాస్త్ర బోధన తర్వాత వచ్చే ఫలితాలే ?

జ. విలువలు

18. వేటిని ఓ దేశ తత్వ శాస్త్రం ప్రకారం నిర్దేశిస్తారు?

జ. ఆశయాలు

19. వాస్తవాలను ప్రతిబింబించేవి?

జ. విలువలు

20. సాంధించాల్సిన గమ్యాన్ని సూచించేవి?

జ. ఆశయాలు

21. ఆశించిన ఫలితాలు సూచించేవి?

జ. విలువలు

22. నిర్దేశించిన ఆశయాల ప్రకారం సాంఘిక శాస్త్రాన్ని బోధించడం వల్ల విద్యార్థుల్లో అభివృద్ధి చెందేవి?

జ. విలువలు

23. మానవుడి ఆలోచనా విధానాన్ని, తార్కిక శక్తిని పెంపొందించడంలో శాస్త్రం, కొత్త పద్ధతుల్ని ప్రవేశపెట్టింది?

జ. బౌద్ధిక విలువలు

24. సాంఘిక శాస్త్రాన్ని అధ్యయనం చేయడం వల్ల బౌద్ధిక నిజాయతీ పెంపొందించుకోవడం, ప్రజాస్వామ్య విధానం, మనచుట్టూ ఉండే పరిసరాలను అర్థం చేసుకుని వాటి వృద్ధికి మధ్య ఉన్న పరస్పర సంబంధాలను అర్థం చేసుకోవడం వల్ల పెంపొందేవి.

జ. బౌద్ధిక విలువలు

25. సాంఘిక శాస్త్రం వల్ల విద్యార్థుల్లో బుద్ధి కుశలత, సహనశీలత, నిస్వార్థత, సమాజానికి, జాతికి, సేవ చేయాలనే దృక్పథం పెంపొందించేవి?

జ. బౌద్ధిక విలువలు

26. భౌగోళిక శాస్త్ర పరిజ్ఞానం వల్ల నేలలు, ఆ నేలల్లో పండే పంటలు, భూమిలో దొరికే ఖనిజసంపద వంటి వాటికి సంబంధించి జ్ఞానం లభించే విలువ?

జ. ఉపయోగితా విలువ

27. విద్యార్థులు అనేక వృత్తులను తమ అభిరుచులకు అనుగుణంగా ఎంచుకోవడానికి కావాల్సిన జ్ఞానాన్నిచ్చేవి?

జ. వృత్తి విలువలు

28. సాంఘిక శాస్త్ర బోధన వల్ల మన పూర్వీకులు సంస్కృతిని కాపాడడంతో పాటు నేడు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకొని మానవజాతి పురోభివృద్ధి చెందే విలువ?

జ. సాంస్కృతిక విలువ

29. వ్యక్తులు తమ అంతర్గతాన్ని చూడగలగడం?

జ. నైతిక విలువ

30. మంచి, చెడు విచక్షణా జ్ఞానం అలవడే విలువ?

జ. నైతిక విలువ

31. వ్యక్తి తనను పక్కకు బెట్టి లక్ష్యాత్మకంగా దృగ్విషయాలను, సంబంధాలను, సమస్యలను చూడగలిగే సామర్థ్యం అలవడే విలువ?

జ. నైతిక విలువ

32. 'సత్యమే సౌందర్యం, సౌందర్యమే సత్యం' అన్నది?

జ. జాన్ కీట్స్

33. 'సౌందర్యాన్నే చూసే హృదయం మనకుంటే సృష్టిలో ప్రతి వస్తువు సౌందర్యమయమే?

జ. జాన్ కీట్స్

34. విద్యార్థులు అభ్యసనకు కావాల్సిన ప్రత్యామ్నాయ పరికరాలను సమకూర్చుకోవడంలో తయారు చేయడంలో సులభపద్ధతులను, విధానాలను తెలుసుకోవడం ద్వారా పెంపొందేది?

జ. సృజనాత్మక విలువ

35. సాంఘిక శాస్త్ర అధ్యయనం సమస్యను నిశితంగా పరిశీలించడం, సమగ్రంగా ఆలోచించడం, పరిశీలించిన అంశాల నివేదిక తయారుచేయడం, పరికల్పన రూపొందించి పరీక్షించడం విషయాల్లో శిక్షణనిచ్చే విలువ?

జ. క్రమశిక్షణ విలువ

36. కొత్త విషయాలను తెలుసుకునేందుకు వివిధ సామాజిక సంస్థల్ని సందర్శించడం, స్టాంపులను సేకరించడం, చారిత్రక కట్టడాలను సందర్శించడం ఏ విలువ?

జ. విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకునే విలువలు

37. దేని వల్ల విశాల దృక్పథం అలవడుతుంది?

జ. శాస్త్రీయ వైఖరుల అభివృద్ధి

38. మూఢనమ్మకాలను విడిచి సాక్ష్యాల ఆధారంగా నిర్ణయాలు చేసే శక్తిని పెంపొందించేది?

జ. శాస్త్రీయ వైఖరుల అభివృద్ధి

39. ప్రయోగాలు నిర్వహించడం, నిర్ణయాలను పరిశోధన ఫలితంగా చేయడం, విహార యాత్రలు నిర్వహించడం వల్ల అభివృద్ధి చెందే విలువ?

జ. శాస్త్రీయ వైఖరి

40. అభ్యాసకుల అంతర్గత ప్రవర్తనలో కోరదగిన మార్పులను తీసికొని రావడం దేని ఆశయం?

జ. విద్య

41. మరొకరు అభ్యసించడానికి సహాయపడే కళ?

జ. బోధన

42. వ్యక్తిగతమైన ప్రవర్తనలకు సంబంధించిన శాశ్వత మార్పును అనుభవాల ద్వారా తీసుకురావడమే?

జ. అభ్యసన

43. విద్య పరమావధి తెలియడం అంటే?

జ. విద్య ఆశయాలు, లక్ష్యాల గురించి తెలుసుకోవడం

44. ప్రత్యేక చర్యలకు సంబంధించిన ఓ రూపం, దిశ కల్పించే సాధారణ ప్రకటన?

జ. ఉద్దేశం లేదా ఆశయం

45. భవిష్యత్ ఫలాలు లేదా ప్రవర్తనలను సాధించడానికి సహాయపడేవి?

జ. ఉద్దేశాలు లేదా ఆశయాలు

46. ఆదర్శప్రాయమైనవి?

జ. ఆశయాలు

47. సముద్రంలో ప్రయాణం చేసేటప్పుడు నావికుడు గమ్యం చేరినా చేరకపోయినా నక్షత్రం అనేది అవసరంఅన్నది?

జ. ఇ.బి. వెస్లీ

48. ఆశయాలు చిరకాలం సాధించినా, సాధించకపోయినా ఆ శాస్త్ర అధ్యయనానికి ఆశయాలు అవసరం అన్నది?

జ. ఇ.బి. వెస్లీ

49. పాఠశాల కార్యక్రమంలో నిబద్ధతను పెంచేవి?

జ. ఆశయాలు

50. ప్రత్యేక అంశాలు?

జ. గమ్యాలు

51. ఆశయాల నుంచి ఉద్భవించేవి?

జ. గమ్యాలు

52. అనుకున్న ఆశయాలను సాధించడానికి ప్రజలకు మార్గదర్శకాలు అందించడానికి ఉపయోగపడేవి?

జ. గమ్యాలు

53. ఓ నిర్దిష్టమైన పాఠశాల, విద్యా విధానం, లేదా ప్రత్యేక విషయాలను సూచించేటప్పుడు ఉద్దేశాలు లేదా ఆశయాలే?

జ. గమ్యాలు

54. బోధన ప్రక్రియకు దిశానిర్దేశం చేస్తూ గమ్యాన్ని చేరుకోవడానికి ఉపయోగపడేవి?

జ. లక్ష్యాలు

55. వ్యక్తిగతంగా, సామాజికంగా మన ప్రగతికి తోడ్పడేవి?

జ. లక్ష్యాలు

56. బోధన-అభ్యసన ప్రక్రియను మూల్యాంకనం చేయడానికి కొలబద్దలు ?

జ. లక్ష్యాలు

57. విద్యావ్యవస్థ విజయం మనం ఎంచుకునే --- మీదే ఆధారపడతాయి?

జ. లక్ష్యాలు

58. వేటిని సాధించవచ్చు, పరిశీలించవచ్చు, పరీక్షించవచ్చు?

జ. లక్ష్యాలు

59. అమూర్త భావనలు, తాత్విక స్వభావం ఉన్నవి?

జ. ఆశయాలు

60. సంయుక్తమైనవి, విశ్వసనీయమైనవి?

జ. లక్ష్యాలు

61. ప్రజాస్వామ్య పౌరసత్వాన్ని కలిగించడం అనేది?

జ. మాధ్యమిక స్థాయిలో విద్య ముఖ్య ఆశయం

62. తక్కువ సమయంలో ప్రణాళికాబద్ధ కార్యక్రమాలు, కృత్యాల ద్వారా త్వరగా గమ్యాన్ని చేర్చేవి?

జ. లక్ష్యాలు

63. విద్యా, లక్ష్య ఎవరి అభిప్రాయాలు?

జ. టాబా

64. బోధనా లక్ష్యాలనేమంటారు?

జ. ప్రవర్తనా లక్ష్యాలు

65. ఓ ప్రత్యేక అంశం, విషయం, ప్రత్యేక తరగతి స్థాయి కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేకాంశ ప్రవర్తనలను గురించి చెప్పే లక్ష్యాలు?

జ. బోధనా లక్ష్యాలు

66. పాఠ్యాంశాన్ని బట్టి మారుతూ ఉండేవి?

జ. లక్ష్యాలు

67. విద్యార్థి మంచి అభ్యసన కోసం మనం ఆశించిన స్పందనలను ప్రణాళికలో పేర్కొనడమే?

జ. స్పష్టీకరణలు

68. లక్ష్యాల పరిధిని ప్రకటితం చేసేవి?

జ. స్పష్టీకరణాలు

69. ఓ లక్ష్యానికి, మరో లక్ష్యానికి ఉన్న తేడాను తెలియజేసేవి?

జ. స్పష్టీకరణాలు

70. విద్యార్థి ప్రవర్తనా మార్పుకు దోహదపడేవి?

జ. స్పష్టకణాలు

71. విద్యాభ్యాసానికి సాక్ష్యాధారాలుగా ఉండేవి?

జ. స్పష్టకరణాలు

72. అభ్యసనానుభవాలు ఏర్పడటానికి సహాయపడేవి?

జ. స్పష్టీకరణలు

73. విద్యార్థి వికాసానికి ప్రతీకగా ఉండేవి?

జ. స్పష్టీకరణాలు

74. నాణేనికి ఇరువైపులా ఉన్న బొమ్మ బొరుసు లాంటివి?

జ. బోధనా లక్ష్యాలు

75. విద్యా లక్ష్యాలను వర్గీకరించింది?

జ. బెంజియన్ బ్లూమ్

76. లక్ష్యాల వర్గీకరణను ఏ సంవత్సరంలో చేశారు?

జ. 1948లో

77. లక్ష్యాల వర్గీకరణ ఎక్కడ జరిగింది?

జ. అమెరికాలోని బోస్టన్‌లో జరిగిన అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ సదస్సులో

78. జ్ఞానాత్మక రంగం గురించి విశేష కృషి జరిపింది?

జ. బెంజిమన్ ఎస్. బ్లూమ్

79. భావావేశ రంగం గురించి విశేష కృషి జరిపింది?

జ. డేవిడ్. ఆర్. క్రాతహల్

80. మానసిక చలనాత్మక రంగం గురించి కృషి చేసింది?

జ. హేరో, ఆర్‌హెచ్ దవే, ఎలిజబెత్ శ్యామ్‌సన్

81. బ్లూమ్స్ విద్యా లక్ష్యాలు?

జ. జ్ఞానాత్మక రంగం, భావావేశ రంగం, మానసిక చలనాత్మకరంగం

82. జ్ఞానాత్మక రంగంలో ఎన్ని లక్ష్యాలున్నాయి?

జ. 6 1) జ్ఞానం 2) అవభేదం లేదా అవగాహన 3) అన్వయం లేదా వినియోగం 4) విశ్లేషణ 5) సంశ్లేషణ 6) మూల్యాంకనం

83. తెలుసుకోవడానికి, సమస్యను పరిష్కరించడానికి, జ్ఞప్తికి తెచ్చుకోవడానికి, గుర్తించడానికి దోహదపడే రంగం?

జ. జ్ఞానాత్మకరంగం

84. జ్ఞానాత్మకరంగం మొదట లక్ష్యం?

జ. జ్ఞానం

85. జ్ఞానాన్ని గుర్తించడం, జ్ఞప్తికి తెచ్చుకోవడం అనేది ఏ లక్ష్యం?

జ. జ్ఞానం

86. పాఠ్య విషయానికి సంబంధించిన నూతన పదాలు, భావనలు, తేదీలు, పద్ధతులు, సూత్రాలు, సిద్ధాంతాలు, సాధారణీకరణాలు లాంటి విషయాలు నేర్చుకోవడం ఏ లక్ష్యం?

జ. జ్ఞానం

87. అభ్యసన అనే నిచ్చెనలో తొలిమెట్టు?

జ. జ్ఞానం

88. అభ్యసనను అర్థవంతంగా, ఫలవంతంగా చేసేది?

జ. జ్ఞానం

89. కాలనుక్రమాలు, వరుసక్రమాలు, నూతన ధోరణులకు సంబంధించి జ్ఞానం ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. జ్ఞానం

90. నిర్దిష్ట సత్యాలకు, శాస్త్రీయపదాలకు, నిర్దిష్ట విషయాలకు కొన్ని పద్ధతులకు సంబంధించిన జ్ఞానం ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. జ్ఞానం

91. నేర్చుకున్న జ్ఞానాన్ని సొంత మాటల ద్వారా వివరించడమే?

జ. అవగాహన

92. విషయాన్ని అర్థం చేసుకోవడానికి, దాన్ని ఉపయోగించుకోవడానికి అవసరమైంది?

జ. అవగాహన

93. అవగాహన ఎన్ని భాగాలుగా విభజించారు?

జ. 3 అనువాదం, వ్యాఖ్యానించడం, ఎక్స్‌ట్రా పొలేషన్

94. ఓ విషయాన్ని మరో పద్ధతిలో జాగ్రత్తగా, సరిపోయే విధంగా, చేయడమే?

జ. అనువాదం

95. అనువాదం కంటే కొంచెం కష్టమైంది?

జ. వ్యాఖ్యానించడం

96. వర్ణించడం, అన్వయించడం, పోల్చడం, భేదాలు తెలపడం వంటి అంశాలు ఎందులో ఉంటాయి?

జ. వ్యాఖ్యానించడం

97. పర్యావరణంపై మనుషుల ప్రభావం గురించి సొంత మాటల్లో వివరించడం?

జ. వ్యాఖ్యానించడం

98. భావ ప్రసారంలో వర్ణించిన ధోరణులు, ఆలోచన తీరు, పరిస్థితులను అర్థం చేసుకోవడం ద్వారా విషయాలను అంచనా వేయడం లేదా ఊహించడమే?

జ. ఎక్స్‌ట్రా పొలేషన్

99. తెలిసిన సమాచారం నుంచి కార్యాచరణ సంబంధం తెలపడం, సాధారణీకరించడం, సమాచారాన్ని నిశ్చయంగా తెలపడం వంటి ప్రవర్తనలు దేనిలో ఉంటాయి?

జ. ఎక్స్‌ట్రా పొలేషన్

100. కంప్యూటర్లను వినియోగించడం వల్ల మానవుడి ఆలోచనల్లో వచ్చే మార్పును ఊహించడం?

జ. ఎక్స్‌ట్రా పొలేషన్

101. అవగాహన స్థాయి కంటే క్లిష్టమైంది?

జ. అన్వయం/వినియోగం

102. విద్యార్థి అవగాహన చేసుకొన్న జ్ఞానాన్ని అవసరమైన సందర్భాల్లో ఉపయోగించి సమస్యను పరిష్కరించుకోవడం?

జ. వినియోగం/అన్వయం

103. మ్యాపులను ఆధారం చేసుకుని ప్రయాణం చేయడం?

జ. అన్వయం/వినియోగం

104. ఓ విషయాన్ని సూక్ష్మ అంశాలుగా విడగొట్టి వాటి మధ్య ఉన్న తార్కిక సంబంధాలు, సంస్థాగత సిద్ధాంతాల గురించి విద్యార్థులు తెలుసుకోవడాన్ని ఏమంటారు?

జ. విశ్లేషణ

SAKSHI

105. విశ్లేషణలో రకాలు?

జ. 3 1) మూల తత్వాల విశ్లేషణ 2) పరస్పర సంబంధాల విశ్లేషణ
3) వ్యవస్థీకరణకు సంబంధించిన సూత్రాల విశ్లేషణ

106. దత్తాంశాల ఆధారంగా నూతన విషయాలను తెలుసుకోవడం?

జ. సంశ్లేషణ

107. సిద్ధాంతాల వ్యాసాలు వ్యవస్థీకరించడం, నూతన పద్ధతులను కనుక్కొని సమస్యా పరిష్కారాలు చేయడం?

జ. సంశ్లేషణ

108. ఓ విషయాన్ని చిన్న చిన్న భాగాలుగా చేయడం?

జ. విశ్లేషణ

109. చిన్న చిన్న భాగాలుగా ఉన్న విషయాన్ని ఒకటిగా చేసి సాధారణీకరించడం?

జ. సంశ్లేషణ

110. సంశ్లేషణలో ముఖ్యాంశాలు?

జ. 1) శ్రేష్ఠమైన విషయ ప్రసారాన్ని ఏర్పరచడం
2) కార్యాచరణ సముదాయాన్ని, ప్రణాళికను సిద్ధపరచడం
3) భావాత్మక సంబంధాల సముదాయాన్ని నిర్మించుకోవడం

111. సముద్రమట్టం కంటే ఎత్తుగా ఉన్న ప్రదేశాల్లో ఉష్ణోగ్రతలను తెలిపి, ఎందుకు అక్కడ ఉష్ణోగ్రత తక్కువగా ఉంది అనే విషయాన్ని సాధారణీకరించడం?

జ. సంశ్లేషణ

112. విలువలు, అభిప్రాయాలు, కార్యక్రమాలు, సత్యాలు, విధానాలు, పద్ధతులకు సంబంధించిన నిర్ణయాలను చేయగలిగే శక్తిని విద్యార్థుల్లో పెంపొందించడం?

జ. మూల్యాంకనం

113. ఉద్వేగాలకు, మానసిక స్థాయికి సంబంధించిన రంగం?

జ. భావావేశ రంగం

114. భావావేశ రంగంలో ఎన్ని లక్ష్యాలున్నాయి?

జ. 5. 1) గ్రహించడం 2) ప్రతిస్పందించడం 3) విలువ కట్టడం
4) వ్యవస్థాపనం 5) శీలస్థాపక

115. కొన్ని ఉద్దీపనలకు తగిన సునిశితత్వాన్ని ప్రదర్శించడం ఆయా ఉద్దీపనలను గ్రహించడానికి లేదా వాటిపై అవధానం చూపడానికి సంసిద్ధత తెలుపడమే?

జ. గ్రహించడం

116. అధిక జనాభా వల్ల వచ్చే సమస్యలను అర్థం చేసుకోవడం ఏ లక్ష్యం?

జ. గ్రహించడం

117. విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందడం ఏ లక్ష్యం?

జ. ప్రతిస్పందించడం

118. ప్రాచీన కట్టడాలు, ఆనాటి శిల్పకళావైభవాన్ని గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఏ లక్ష్యం?

జ. ప్రతిస్పందించడం

119. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన వైఖరులు అభివృద్ధి చెందే లక్ష్యం?

జ. విలువకట్టడం

120. అభినందించే గుణం అభివృద్ధి చెందే లక్ష్యం?

జ. విలువ కట్టడం

121. మూఢ విశ్వాసాలను లక్ష్యపెట్టక పోవడం, తొందరపడి నిర్ణయాలు చేయక, తగిన సాక్ష్యాధారాలు లభించిన తర్వాత నిర్ణయాలు తీసుకోవడం ఏ లక్ష్యంలోనివి?

జ. విలువ కట్టడం

122. ఇతరుల అభిప్రాయాల కంటే నిర్దేశించిన ప్రయోగ ఫలితాలకు విలువ ఇవ్వడం అనేది ఏ లక్ష్యం?

జ. విలువ కట్టడం

123. విలువలు అభివృద్ధి చేసి వాటి మధ్య సహసంబంధాన్ని అభివృద్ధి పరిచే లక్ష్యం?

జ. వ్యవస్థాపనం

124. విలువల సమ్మేళనంతో శీలస్థాపన చేయడం ఏ లక్ష్యం?

జ. వ్యవస్థాపనం

125. వ్యక్తి నమ్మకాలను, వైఖరులను సమైక్య పరిచి తన జీవన తత్వంగా వినియోగించుకునే లక్ష్యం?

జ. శీలస్థాపన

126. వివిధ కృత్యాలను నేర్చుకోవడం, ఓ నిర్దిష్ట ప్రవర్తన నమూనాను వ్యక్తిగత, సాంఘిక, భావోద్రేక సర్దుబాటు ద్వారా విద్యార్థుల్లో సర్దుబాటు ధోరణిని పెపొందించే లక్ష్యం?

జ. శీలస్థాపన

127. నైపుణ్యాలను అభివృద్ధి చేసే రంగం?

జ. మానసిక చలనాత్మక రంగం

128. మానసిక చలనాత్మక రంగాన్ని 5 వర్గాలుగా విభజించిన విద్యావేత్త?

జ. బీ హెచ్ దవే

129. మానసిక చలనాత్మక రంగం లోని వర్గాలు?

జ. అనుకరణం, హస్తనైపుణ్యం, సునిశితత్వం, ఉచ్ఛారణ, సహజీవనం

130. విద్యార్థి ఓ కృత్యాన్ని ఎలాంటి సూచనలు లేకుండా చేయడాన్ని ఏమంటారు?

జ. అనుకరణ

131. వినడం,మాట్లాడుకోవడం, రుచి,వాసన చూడడం, అనే జ్ఞానేంద్రియాల వినియోగం ద్వారాజరిగేది

జ. అనుకరణ

132. విద్యార్థులు వస్తువులు, పరికరాలు, ఉపకరణాలనుజాగ్రత్తగా ఉపయోగించడంతెలుసుకునే లక్ష్యం?

జ. హస్తనైపుణ్యం

133. నైపుణ్యాన్ని సాధించడంలో చాలా ముఖ్యమైంది?

జ. అనుకరణ

134. కృత్యాలను సాధన చేయడం, పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించడం అనేది ఏ లక్ష్యం?

జ. హస్త నైపుణ్యం

135. ప్రయోగ ఫలితాలు సరిగా ఉండాలంటే అవసరమైంది?

జ. సునిశితత్వం

136. అభ్యాసకుడు పనిని సొంతంగా, కచ్చితంగా చేసే లక్ష్యం?

జ. సునిశితత్వం

137. ప్రయోగాలు చేసేటప్పుడు రీడింగులను కచ్చితంగా తీసుకోవడం ఏ లక్ష్యం?

జ. సునిశితత్వం

138. వివిధ చర్యల శ్రేణి సమన్వయీకరణం చెంది వరుస క్రమంలో, సమ్మేళనంగా జరిగే లక్ష్యం?

జ. ఉచ్ఛారణ

139. కృత్యాలను వేగంగా, సకాలంలో చేయడం ఏ లక్ష్యం?

జ. ఉచ్ఛారణ

140. ఎలాంటి కృత్యాన్నయినా అప్రయత్నంగా సహజంగా ఎలాంటి తడబాటు లేకుండా చేయడమే?

జ. సహజీకరణం

141. తక్కువ శక్తి, తక్కువ ఖర్చుతో కృత్యం స్వయంగా నిర్వహించే లక్ష్యం?

జ. సహజీకరణం

142. సులభంగా, సహజంగా, ఎలాంటి తడబాటు లేకుండా పటాలు గీయడం, పటంలో ప్రదేశాలు గుర్తించడం ఏ లక్ష్యం?

జ. సహజీకరణం

SAKSHI